www.prajasakti.com
ప్రజాశక్తి
మంగళవారం 11 ఫిబ్రవరి 2025
5
చిత్తూరు

పట్టు యంత్రాల సరఫరాకు దరఖాస్తులు

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: జిల్లాలోని పట్టు రైతులకు యంత్రాలు, గార్డెన్ టూల్స్ సరఫరా చేయడానికి పట్టు పరిశ్రమ ద్వారా వివిధ సంస్థల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. సీకేచర్లు (పెద్ద, చిన్న), పవర్ స్ప్రేయర్లు, బ్రష్ కట్టర్, పవర్ పీడర్, పవర్ టిల్లర్, షుట్ క్రషింగ్ మెషిన్, హ్యాండ్ బ్యాటరీ ఆపరేటెడ్ స్ప్రేయర్స్ ఈనెల 10 నుండి 17వ తేదీ లోపు గుత్తేదారులు దరఖాస్తులు చేసుకోవాలని కోరారు. దరఖాస్తులను జిల్లా పట్టు పరిశ్రమ అధికారి, చిత్తూరు వారి కార్యాలయంలో విడిగా సమర్పించాలని, వివిధ యంత్రాల సరఫరాకు దరఖాస్తులు స్వీకరించడానికి ప్రత్యేక డబ్బాలను జిల్లా పట్టు పరిశ్రమ అధికారి, చిత్తూరులో ఏర్పాటు చేయడమైనదని తెలిపారు. సంప్రదించవలసిన నెంబర్ 9849903449 అని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

వినతుల వెల్లువ

పిజిఆర్ఎస్‌కు 253 అర్జీలు

ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: ప్రజా సమస్యల పరిష్కార వేదికకు అందే అర్జీల పరిష్కారంపై అధికారులు ప్రత్యేకశ్రద్ధ పెట్టి బాధ్యతతో పని చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ వివిధ శాఖల జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజాసమస్యల పరిష్కార వేదికలో భాగంగా జిల్లా సచివాలయంలోని గ్రీవెన్స్ హాల్‌లో జిల్లా కలెక్టర్, జిల్లా జాయింట్ కలెక్టర్ జి.విద్యాధరి, అసిస్టెంట్ కలెక్టర్ హిమ వంశీ, డీఆర్ఓ మోహన్ కుమార్, చిత్తూరు ఆర్‌డిఓ శ్రీనివాసులు ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పిజిఆర్ఎస్ అర్జీల పరిష్కారంపై అధికారులు ప్రత్యేకశ్రద్ధ పెట్టి అధికారులు పని చేయాలని, ప్రతి అర్జీకి అర్థవంతమైన సమాధానం ఇస్తూ పరిష్కరించాలని అన్నారు. ప్రతి అర్జీని ఆడిటింగ్ చేయడం జరుగుతుందని, త్వరితగతిన పరిష్కరించాలని, అర్జీల పరిష్కారంలో క్షేత్రస్థాయిలో అధికారులు సిబ్బందితో సమన్వయం చేసుకుని అర్థవంతమైన సమాధానాలు ఇవ్వాలన్నారు. మొత్తంగా 253 అర్జీలు అందాయి. వీటిలో శాఖల వారీగా చూస్తే రెవెన్యూ శాఖకు సంబంధించి 145, జిల్లా పరిషత్ 1, జిల్లా పంచాయతీ 4, పోలీసు శాఖ 9, జిల్లా విద్యాశాఖ 2, ఐసిడిఎస్ 1, పశు సంవర్ధక శాఖ 5, డిసిహెచ్ఎస్ 7, డిఎం అండ్ హెచ్ఓ 1, డిఆర్‌డిఎ 39, చిత్తూరు మునిసిపాల్ కమిషనర్ 6, కుప్పం మునిసిపాల్ కమిషనర్ 1, విద్యుత్ శాఖ 1, ఎంప్లాయ్మెంట్ శాఖ 5, దేవాదాయ శాఖ 1, డ్వామా 5, మెప్మా 1, డిఎస్‌డిఓ 1, ఇరిగేషన్ 3, ఎంపిడిఓ పుంగనూరు 1, ఎంపిడిఓ వి కోట 1, పంచాయతీరాజ్ ఈఓ పులిచెర్ల 1, పంచాయతీరాజ్ ఈఓ సదుం 1, ఎస్‌సి కార్పొరేషన్ 1, గిరిజన సంక్షేమ శాఖ 2, ఎంపిడిఓ పెద్దపంజాణి 1, అటవీ శాఖ 2, సాంఘీక సంక్షేమ శాఖ 1, చిత్తూరు ప్రభుత్వ ఐటిఐ 1, శాంతిపురం ప్రభుత్వ ఐటిఐ 1, హౌసింగ్ 2 వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులు సమస్యలను జిల్లా కలెక్టర్, జిల్లా జాయింట్ కలెక్టర్, అసిస్టెంట్ కలెక్టర్, డిఆర్ఓ, ఆర్‌డిఓలకు అందజేశారు.

అలసత్వం చేయకండి : ఎస్పీ

ప్రజాఫిర్యాదుల పరిష్కార వేదికలో అందిన ఫిర్యాదులన్నింటిపై చట్టప్రకారం విచారణ జరిపి, నిర్దేశించిన గడువులోగా ఫిర్యాదుదారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత పోలీసు అధికారులను జిల్లా ఎస్‌పి మణికంఠ చందోలు ఆదేశించారు. ప్రజలు తమ సమస్యలపై న్యాయం పొందేలా నిబద్ధతతో పని చేయాలన్నారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజలు నేరుగా ఎస్‌పి, చిత్తూరు డీఎస్పీ టి.సాయినాథ్‌ని కలిసి తమ సమస్యలను విన్నవించుకున్నారు. ప్రతి ఫిర్యాదును సమగ్రంగా పరిశీలించి, త్వరితగతిన విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేయడమే లక్ష్యమని తెలిపారు. ఫిర్యాదులపై తక్షణ చర్య తీసుకొని ప్రజలు న్యాయం పొందేలా చూడాలని సంబంధిత పోలీసు అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో మొత్తం 25 ఫిర్యాదులు అందాయి. చీటింగ్ 1, కుటుంబ తగాదాలు 2, వేధింపులు 3, ఇంటి తగాదాలు 1, భూ తగాదాలు 10, డబ్బు తగాదాలు 7, ఆస్తి తగాదాలు 1 ఉన్నాయి.

సమస్యలపై అర్జీలు స్వీకరిస్తున్న జిల్లా ఎస్పీ

సకాలంలో సమస్యలు పరిష్కరించాలి

కమిషనర్ నరసింహ ప్రసాద్

ప్రజాఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అందే వినతులను సకాలంలో పరిష్కరించాలని నగర కమిషనర్ పి.నరసింహ ప్రసాద్ అధికారులను ఆదేశించారు. సోమవారం నగరపాలక కార్యాలయంలో 'ప్రజాఫిర్యాదుల పరిష్కార వేదిక' కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. వివిధ సమస్యలపై అర్జీలతో వచ్చిన ప్రజల సమస్యలు తెలుసుకుని పరిష్కరించడంపై సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. సమస్యలపై క్షేత్రస్థాయి విచారణ జరిపి నిర్దేశించిన సమయంలోగా పరిష్కరించాలన్నారు. గత వారం అందిన వినతుల పరిష్కారంపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. సోమవారం నాటి కార్యక్రమంలో ఇంజనీరింగ్ 3, పబ్లిక్ హెల్త్ 2, రెవెన్యూ 2, ఫించన్లు 2 చొప్పున మొత్తం తొమ్మిది వినతులు అందాయి. ఈకార్యక్రమంలో ఎంఈ వెంకటరామి రెడ్డి, ఎంహెచ్వో డాక్టర్ లోకేష్, ఏసీపీ నాగేంద్ర, అధికారులు పాల్గొన్నారు.

ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తున్న నగర కమిషనర్

అంగన్వాడీ సమస్యలపై

పీడీకి సిఐటియు వినతి

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: రాష్ట్రంలోని పేద గర్భిణీలు, బాలింతలు, చిన్నపిల్లలకు అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు, మినీ వర్కర్లు అనేక సేవలు అందిస్తున్నారని అటువంటి వారి సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడం దారుణమని, వెంటనే అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సోమవారం పీడీకి ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేయడం జరిగింది. అంగన్వాడీల సమస్యల పరిష్కారం కోసం ఈనెల 17న సోమవారం ప్రాజెక్టులు కార్యాలయాల వద్ద జరిగే ధర్నాలను జయప్రదం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా యూనియన్ గౌరవ అధ్యక్షుడు వాడ గంగరాజు, యూనియన్ జిల్లా కార్యదర్శి షకీలా, ఉపాధ్యక్షురాలు సుజని, సహాయ కార్యదర్శి విజయ మాట్లాడుతూ జిల్లాలో బంగారుపాళ్యం, బైరెడ్డిపల్లి, కార్వేటినగరం ప్రాజెక్టులలో తీవ్రమైన సమస్యలు ఉన్నాయని వాటి పరిష్కారం కోసం అలాగే ఇతర ప్రాజెక్టులో ఉన్న సమస్యలు పరిష్కారం కోసం జిల్లా సమన్వయ కమిటీ సమావేశం ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం గతంలో 42 రోజులు సమ్మె సందర్భంగా ఇచ్చిన హామీలు అమలు కోసం 17న జరిగే ప్రాజెక్టు కార్యాలయం వద్ద ధర్నాలను జిల్లా వ్యాప్తంగా అందరూ జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. అంగన్వాడీలకు కనీస వేతనం రూ.20వేలు ఇవ్వాలని, రాష్ట్రంలో ఉన్న మొత్తం మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్పు చేస్తూ వెంటనే జీవో ఇవ్వాలని, హెల్పర్లు ప్రమోషన్లు నిర్దిష్టమైన గైడ్లైన్స్ రూపొందించి అమలు చేయాలని, సంక్షేమ పథకాలు అంగన్వాడీలకు అమలు చేయాలని, సాధికారత సర్వేలో ప్రభుత్వ ఉద్యోగులనే పదాన్ని తొలగించాలని, సర్వీస్‌లో ఉండి చనిపోయిన వారికి దహన సంస్కార ఖర్చులకు రూ.20వేలు ఇవ్వాలని, రిటైర్డ్ అయిన వారికి పింఛన్లు అమలు చేయాలని, పెండింగ్లో ఉన్న సెంటర్ అద్దెలు, బిల్లులు వెంటనే ఇవ్వాలని, ఒకే యాప్‌ను మార్పు చేయాలని, ఇలాంటి సమస్యలపై ఆందోళన కార్యక్రమం చేస్తున్నామని తెలిపారు. జిల్లా కొన్ని ప్రాజెక్టులలో అక్రమాలకు పాల్పడుతున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు. వీటిపై స్పందించిన పీడీ తన పరిధిలో ఉన్న సమస్యలు పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారు.

ఐసిడిఎస్ పీడీకి వినతిపత్రం అందిస్తున్న యూనియన్ నాయకులు

గీత కార్మికులకు మద్యం షాపులు కేటాయింపు

లాటరీ పద్ధతి ద్వారా గీత కార్మికులకు మద్యం షాపులు కేటాయిస్తున్న జిల్లా కలెక్టర్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: కల్లుగీత కుల, ఉపకులాలకు రిజర్వ్ చేయబడిన మద్యం షాపుల కేటాయింపు లాటరీ విధానంలో జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆధ్వర్యంలో సోమవారం డిఆర్‌డిఏ సమావేశపు మందిరంలో నిర్వహించారు. గీత కుల,ఉపకులాల వారికి కేటాయించబడిన 10 మద్యం షాపులకు గానూ పెద్దపంజాణి షాపు మినహా మిగిలిన తొమ్మిది షాపులలో చిత్తూరు మున్సిపల్ కార్పొరేషన్, నగరి, పలమనేరు, పుంగనూరు మున్సిపాలిటీలు, చిత్తూరు రూరల్ మండలం, గుడిపల్లి, పాలసముద్రం, వి.కోట, వెదురుకుప్పం మండలాలకు షాపులను కేటాయించారు. లాటరీ ప్రక్రియ కార్యక్రమంలో ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ టి.విజయ్ శేఖర్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాస్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

ప్రధానితో విద్యార్థుల చర్చా గోష్టి

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: పరీక్షల విషయంలో విద్యార్థుల్లో ఉండే భయం, ఒత్తిడి, ఆందోళనను తొలగించేందుకు ప్రధాని మంత్రి నరేంద్ర మోడీ కృషి చేస్తున్నారు. ప్రతి ఏటా విద్యా సంవత్సరం ముగింపులో ఫైనల్స్ ఎగ్జామ్స్‌కు ముందు పరీక్షా పే చర్చ కార్యక్రమం నిర్వహిస్తుంటారు. మోడీ ఇందులో విద్యార్థులతో ముచ్చటిస్తూ వాళ్లకు అవసరమైన సలహాలు, సూచనలు ఇస్తుంటారు. చదవింది అర్థం చేసుకోవడం, గుర్తుపెట్టుకోవడం, దాన్ని పరీక్షల్లో బాగా రాయడం ఎలాగో వివరిస్తూ ఉంటారు. ఈ ఏడాది కూడా ఆయన మరోమారు పరీక్షా పే చర్చలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంను చిత్తూరు జిల్లా లోని 380 ప్రభుత్వ పాఠశాలలు, 142 ప్రైవేట్ పాఠశాలల్లో మొత్తం 522 పాఠశాలల్లో వీక్షించడం జరిగింది. మొత్తం 59,601 మంది ప్రత్యక్షంగా చూశారని సమగ్ర శిక్ష అదనపు ప్రాజెక్ట్ అధికారి వెంకట రమణ తెలిపారు.

నులిపురుగుల నివారణకు కృషి..



చిత్తూరులో..

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: నులిపురుగులు లేని సమాజస్థాపనకు కృషి చేయాలని లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ భారతి తెలిపారు. సోమవారం జాతీయ నులిపురుగుల దినోత్సవం సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సుధారాణి అధ్యక్షతన చిత్తూరు నగర పరిధిలోని పిసిఆర్ హైస్కూల్‌లో జాతీయ నులిపురుగుల దినోత్సవ కార్యక్రమాన్ని చిత్తూరు నగర మేయర్ అముద, లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ భారతి ప్రారంభించారు. డాక్టర్ వెంకట ప్రసాద్, ఆర్‌బిఎస్‌కే కోఆర్డినేటర్ డాక్టర్ శిరీష, మున్సిపల్ కమిషనర్ నరసింహ ప్రసాద్, వైస్ మేయర్లు రాజేష్ కుమార్ రెడ్డి, చంద్ర శేఖర్‌రెడ్డి, డాక్టర్ లోకేష్, డాక్టర్ నిరంజన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కార్వేటినగరం: ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ హేమశ్రీ కత్తెరపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జాతీయ నులిపురుగుల దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులకు మాత్రలను వేశారు. ప్రభుత్వ డిగ్రీకళాశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల, బాలికల ఉన్నత పాఠశాల, ఆర్కేవీబీపేట, పాదిరికుప్పం, డీఎంపురం, కేఎం పురం, గంగమాంబాపురం పాఠశాలల్లోని పిల్లలకు నులిపురుగుల మాత్రలను పంపిణీ చేశారు.

గంగాధర నెల్లూరు: మండల పరిధిలోని పలు ప్రభుత్వ, ప్రైవేటు స్కూళ్లలో విద్యార్థులకు నులి పురుగుల నివారణకు ఎంపీడీవో హరిప్రసాద్ రెడ్డి వైద్యసిబ్బందితో కలిసి డాక్టర్ దుర్గాదేవి ఆల్బెండజోల్ మాత్రను 6890 మంది పిల్లలకు సోమవారం పంపిణీ చేశారు. ఎంఈఓ ఆంజనేయులు శెట్టి, సిహెచ్ఓ శ్రీనివాసులు పాల్గొన్నారు.

పలమనేరు: స్థానిక బాలికోన్నత పాఠశాల, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకులంలో ఎమ్మెల్యే అమరనాథ రెడ్డి నులి పురుగుల నివారణకు ఆల్బెండజోల్ మాత్రలను విద్యార్థులకు అందించారు. ఎంఈఓ బాలసుబ్రమణ్యం, హెచ్ఎం.లత, ప్రిన్సిపాల్ ప్రశాంతి పాల్గొన్నారు. మండల విద్యాశాఖ అధికారిని పి లీలారాణీ స్థానిక గవర్నమెంట్ పాఠశాలలోని విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు వేశారు.

యాదమరి: విద్యార్థుల్లో నులుపురుగుల వల్ల రక్తహీనత ఏర్పడుతుందని కనుక ప్రతి ఒక్కరూ ఆల్బెండజల్ మాత్ర తప్పనిసరిగా వేసుకోవాలని మండల అభివృద్ధి అధికారి వేణు కోరారు. స్థానిక ఉన్నత పాఠశాలలో ఎంపిడిఓతోపాటు వైద్యాధికారి డాక్టర్ అనిల్ కుమార్ నాయక్ విద్యార్థులకు మాత్రలు అందించారు. మండల విద్యాశాఖ అధికారులు రుక్మిణి, ప్రసాద్ పాల్గొన్నారు.

శాంతిపురం: రాళ్ళబుదుగూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని పాఠశాల విద్యార్థులకు నులిపురుగలు నివారణ కోసం పంపిణీ చేసిన ఆల్బెండోజోల్ మందు బిళ్ళలు వైద్యాధికారి డాక్టర్ ఉషారాణి అందించారు. అలాగే అంగన్వాడీ కేంద్రం, ప్రాథమిక పాఠశాల, జెడ్‌పి పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కాలేజీలోని విద్యార్థులకు మాత్రలు వేశారు.

చౌడేపల్లి: రక్తహీనత నివారణ కోసమే ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేస్తున్నట్లు వైద్యాధికారి పవన్ కుమార్ తెలిపారు. సోమవారం జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు మాత్రలు పంపిణీ చేశారు. జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ జయప్రకాష్, సూపర్వైజర్ బహదూర్, ఏఎన్ఎం లతా పాల్గొన్నారు.

గుడిపాల: 1 నుంచి 19 ఏళ్ల పిల్లలందరు ఆల్బెండజోల్ మాత్రలు తప్పనిసరిగా వేసుకోవాలని గుడిపాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ సంధ్య అన్నారు. మండల కేంద్రంలోని నరహరిపేట ఉన్నత పాఠశాలలో పిల్లలందరికీ ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు. డాక్టరు మహేష్, హెల్త్ సూపర్వైజర్ చంద్రశేఖర్, అనిత, అనురాధ పాల్గొన్నారు.



ఎస్ఆర్ పురంలో..

విజయపురం: జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా సోమవారం విజయపురం జిల్లా పరిషత్ పాఠశాలలో ఎంపీడీవో రాజేంద్ర, వైద్యాధికారి సోమశేఖర్ నులిపురుగుల నివారణకు మాత్రల పంపిణీ చేసి ప్రతి పిల్లవాడు ఈ మాత్రలు మింగాలని కోరారు.

గంగవరం: మండలంలోని పాఠశాల విద్యార్థులకు నులిపురుగుల నివారణ మాత్రలను పంపిణీ చేసినట్లు డాక్టర్ మల్లికార్జున్ రడ్డి తెలియజేశారు. మండలంలో మొత్తం 5075 మంది విద్యార్థులు ఉండగా 4975 మందికి పంపిణీ చేశామని మిగిలిన వారికి ఈ నెల 17వ తారీకు పంపిణీ చేస్తామని తెలిపారు.

శాంతిపురంలో

సోమల: జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా మండలంలోని కందూరు సోమల పెద్దఉప్పరపల్లి ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల పరిధిలోని అంగన్వాడీ కేంద్రాలు, ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు. సోమల పిహెచ్‌సిలో వైద్యాధికారులు జయసింహా, ప్రదీప్ కుమార్‌రెడ్డి, కందూరు వైద్యశాల పరిధిలో వైద్యాధికారులు విజయలక్ష్మి, నీలిమ, పెద్ద ఉప్పరపల్లి పిహెచ్‌సి వైద్యాధికారి బాలాజీ తెలిపారు. సోమల జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ గంగాధర నాయుడు, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ గౌతమ్ విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు. వైస్ ఎంపీపీ ప్రభాకర్, తహసిల్దార్ బెన్ను రాజ్, ఎంపీడీవో నారాయణ, సిహెచ్ఓ అమర్నాథ్ పాల్గొన్నారు.

బైరెడ్డిపల్లి: డాక్టర్ అరుణ్ కుమార్, డాక్టర్ పద్మావతి ఆధ్వర్యంలో తీర్థం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల, అంగన్వాడీ కేంద్రాలు, మండల పరిధిలోని కాలేజీలలో నులిపురుగుల నివారణకు ఆల్బెండెజోల్ మాత్రలు వేశారు. హెల్త్ ఎడ్యుకేటర్ కాంతమ్మ, హెచ్ఎస్ శ్రీదేవి, హెచ్ఎం రత్నమ్మ, ఈఆర్ శోభ, ఏఎన్ఎం నాగేశ్వరీ, రేవతి పాల్గొన్నారు.



పలమనేరులో..

వి కోట : పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ టి.విజయ్ కాంత్ జాతీయ నులిపురుగులు నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని పాఠశాలలు, అంగన్వాడి కేంద్రాలలలో మాత్రలు పంపిణీ చేశారు.

ఎస్ఆర్ పురం : ఎస్ఆర్‌పురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ఆరిమాకులపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారులు డాక్టర్ గిరి, డాక్టర్ బాలసుబ్రమణ్యం రెడ్డి, డాక్టర్ గౌరీ ఆధ్వర్యంలో 1 నుంచి 19 సంవత్సరాల విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు. ఎంపీడీవో మోహన మురళి, తహశీల్దార్ లోకనాథ్ పిళ్ళై, మండల విద్యాధికారి సబర్మతి పాల్గొన్నారు.

పెద్దపంజాణి: పిల్లలు పౌష్టికాహారం తీసుకున్న ఆరోగ్యవంతమైన వారి ఎదుగుదలకు నులి పురుగులను నివారించాలని ప్రాథమిక వైద్య అధికారి టి.మురళి అన్నారు. మండల వైద్య ఆరోగ్య సిబ్బంది మండల వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ ప్రవేట్ పాఠశాలను విద్యార్థులకు నులిపురుగుల నివారణ మాత్రలను వేశారు.

సదుం : మండల పరిధిలోని చెరుకువారిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ గిరీషా ఆధ్వర్యంలో మండల పరిధిలోని 51 పాఠశాలలోని విద్యార్థులకు, 53 అంగన్వాడీ కేంద్రాలలోని విద్యార్థులకు నులి పురుగుల నివారణ మాత్రలు మింగించడం జరిగిందని తెలిపారు. డాక్టర్ చరణ్, ఆరోగ్య పర్యవేక్షణ సిబ్బంది ఉదయ భాస్కర్, నీలకంఠ, శిఖామణి పాల్గొన్నారు.

ప్రభుత్వ పట్టా భూమిని ఆక్రమించుకున్నారు..

కలెక్టర్‌కు యానాదుల వినతి



న్యాయం కోసం ధర్నా చేస్తున్న యానాదులు

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: ప్రజాసమస్యల పరిష్కార వేదికలో అందజేసిన ప్రజల సమస్యలను వెంటనే పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ కొత్త స్పందన హాల్‌లో నిర్వహించిన ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో భాగంగా బంగారుపాళ్యం, కార్వేటినగరం మండలాలకు చెందిన యానాదులు, భూ సమస్యలు, భూ ఆక్రమణలు వంటి సమస్యల పై జిల్లా కలెక్టర్‌కు, జిల్లా జాయింట్ కలెక్టర్‌కు అర్జీలు అందజేశారు. బంగారుపాళ్యం మండలం రాగిమాను పెంట పంచాయతీ గౌరీశంకర నారాయణ పురం ఎస్టీ కాలనీకి చెందిన రామచంద్ర, మునస్వామి, సర్వే నెం.87/42 లో 79 సెంట్లు భూమికి సంబంధించిన ప్రభుత్వ భూమికి పట్టాదారు పాస్ పుస్తకం ఇవ్వడం జరిగిందని, ఆ భూమిలో ఉలవలు పంట వేసి ఉన్నామని తెలిపారు. ఇటీవల అగ్రకులానికి చెందిన వ్యక్తి వచ్చి తమపై దౌర్జన్యం చేస్తున్నారని జిల్లా కలెక్టర్‌కు అర్జీని అందజేశారు. అలాగే కార్వేటినగరం మండలం ఎల్ఆర్ పేట పంచాయతీ జగన్నాథ్ పురం, ఎస్టీ కాలనీకి చెందిన ఎన్.శ్రీరాములుకు 2001 సంవత్సరంలో ప్రభుత్వం 2.87 సెంట్లు భూమి పట్టా ఇవ్వడం జరిగింది. ఆ భూమిని చదును చేసుకొని అందులో గత 20 సంవత్సరాల క్రితం మామిడి చెట్లును పెట్టి సాగు చేసుకుంటున్నారు. అయితే ఈ భూమికి పడమర వైపున నాగరాజు అనే రైతు భూమి ఉందని దాన్ని ఆ రైతు అమ్మడంతో తమ భూమి కూడా ఆ సర్వే నెంబర్లలో కలిసిపోవడంతో వారు మా భూమిని తీసుకుని ఇబ్బందులు పెడుతున్నారని వాపోయారు. తహశీల్దార్ పరిశీలించి ఆర్‌డిఓ కార్యాలయానికి నివేదిక పంపారని, ఆర్‌డిఓ వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని అర్జీని అందించారు.

కమ్యూనిటీ భవనాన్ని కాపాడాలంటూ ధర్నా చేస్తున్న మహిళలు

కమ్యూనిటీ హాల్‌ను కాపాడండి..

తమ గ్రామంలో డ్వాక్రా మహిళలు సమావేశం నిర్వహించుకొనేందుకు అనువుగా మహిళలు కలసి గ్రామ కంఠంలో కమ్యూనిటీ భవనం నిర్మించుకుంటే అదే గ్రామానికి చెందిన రమేష్ అనే వ్యక్తి కూల్చివేసే ప్రయత్నం చేస్తున్నారంటూ పూతలపట్టు మండలం రామాపురం దళితవాడకు చెందిన మహిళలు సోమవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. వారు మాట్లాడుతూ ప్రభుత్వ భూమిలో నిర్మించుకున్న కమ్యూనిటీ భవనం సమీపంలో మాజీ సైనికుడు రమేష్ స్థలం ఉండటంతో గ్రామస్తులందరికీ ఉపయోడపడే భవన స్థలానికి కాజేయాలని చూస్తూ అడ్డుకున్న మహిళల పట్ల అనుచితంగా ప్రవరిస్తున్నట్లు తెలిపారు. జిల్లా అధికారులు కల్పించుకొని న్యాయం చేయాలని కోరారు.

అంగన్వాడీ పోస్టులకు దరఖాస్తులు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: జిల్లాలో ఖాళీగా ఉన్న అంగన్వాడీ పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఐసిడిఎస్ పీడీ వెంకటేశ్వరి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లావ్యాప్తంగా ఉన్న ఆరు మెయిన్ వర్కర్లు, రెండు మినీ వర్కర్లు, 20 హెల్పర్ పోస్టులకు దరఖాస్తులు కోరుతున్నట్లు పేర్కొన్నారు. స్థానికులై ఉండి పదవ తరగతి పాసైన వివాహిత మహిళలు ఈనెల 12వ తేదీ నుండి 20వ తేదీ సాయంత్రం ఐదు గంటల్లోపు స్థానిక సిడిపిఓ కార్యాలయాల్లో దరఖాస్తులను సమర్పించాలని కోరారు. వివరాల కోసం స్థానిక సిడిపిఓ కార్యాలయాలను పనివేళల్లో సంప్రదించాలని కోరారు.

నమ్మకాన్ని నిలబెట్టుకుంటాం..

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: ఎన్నికల హామీ మేరకు కూటమి ప్రభుత్వం కల్లుగీత కార్మికులను 10శాతం మద్యం దుకాణాలను కేటాయించడం ఎంతో ఆనదంగా ఉందని ఈడిగ సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కృష్ణమూర్తి, బుస్సా నాగరాజు తెలిపారు. కల్లుగీత కార్మికుల మద్యం షాపుల కేటాయింపు సందర్భంగా వారు మాట్లాడుతూ చిత్తూరు జిల్లాలో కల్లుగీత కార్మికులకు 10 షాపులు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఈడిగ సంఘం నాయకులు కల్లుగీత కార్మికులు ఐక్యంగా ఉంటూ సంఘం అభివృద్ధికి తోడ్పడేలా మద్యం దుకాణాలను అర్హులైన గీత కార్మికులు దక్కించుకొనేలా ప్రయత్నించిన్నట్లు తెలిపారు. సోమవారం 9 మద్యం దుకాణాలు గీత కార్మికులకు కేటాయించారని గౌండ్ల కులం వారు లేని కారణంగా పెద్దపంజాణి మండలం మద్యం దుకాణం కేటాయింపు బినామిలకు ఇవ్వకుండా ఆపామని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్, ఎక్సైజ్ మంత్రికి ఈడిగ సంఘం నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.

రైతులు వివరాలు నమోదు చేసుకోవాలి

మండల వ్యవసాయ అధికారిణి భవాని

ప్రజాశక్తి- గంగాధర నెల్లూరు: కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతి రైతుకు విశిష్ట గుర్తింపు సంఖ్యను ఇవ్వాలని నిర్ణయించడంతో మండల పరిధిలోని రైతు సేవా కేంద్రాల్లో గ్రామ వ్యవసాయ అధికారి రైతులకు విశిష్ట గుర్తింపు సంఖ్యను ఇస్తున్నారని మండల వ్యవసాయ అధికారిణి భవాని సోమవారం ఒక ప్రకటన లో తెలిపారు. రైతులు తమ ఆధార్ నెంబర్, పేరు పట్టా దారు పాసు పుస్తకం, ఆధార్‌కు లింకు, ఫోన్ నెంబరు వివరాలు తీసుకుని వెళ్లి ఆర్‌బికే కేంద్రంలో వ్యవసాయ సహాయకుల వద్దకు వెళితే ఫార్మర్స్ రిజిస్టర్ పోర్టల్‌లో రైతుల పేర్లు నమోదు చేసి విశిష్ట గుర్తింపు సంఖ్యను ఇస్తున్నారని పేర్కొన్నారు. రైతులు ఫిబ్రవరి నెలాఖరులోపు ఈ విశిష్ట గుర్తింపు సంఖ్యను తీసుకోవాలని ఆమె కోరారు. ఈ విశిష్ట సంఖ్య ఉన్న రైతులకు మాత్రమే ప్రభుత్వ సేవా పథకాలు అందుతాయని ఆమె పేర్కొన్నారు.

చౌడేపల్లి మండల వ్యవసాయ అధికారిణి జ్యోతమ్మ

చౌడేపల్లి: రైతులు తమ డిజిటల్ కార్డుల కోసం పేర్లు నమోదు చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారిణి జ్యోతమ్మ పేర్కొన్నారు. రైతులు ప్రభుత్వ పథకాలు పొందేందుకు అన్ని వివరాలు స్థానిక రైతు సహాయ కేంద్రంలో నమోదు చేసుకోవాలని, లేని పక్షంలో ప్రభుత్వ పథకాల ప్రయోజ నాలు పొందే అవకాశాలు కోల్పోతారన్నారు. ఈనెల 28 లోపు రైతులు రైతు సేవా కేంద్రాలకు వెళ్లి డిజిటల్ కార్డుల కోసం నమోదు చేయించుకోవాలని ఆమె కోరారు సూచించారు.

పలమనేరు: రైతులు ఒక విశిష్ట గుర్తింపు సంఖ్యను పొందెందుకు ప్రతి రైతు, రైతు సేవా కేంద్రంలో గ్రామ వ్యవసాయ సహాయకులు ద్వారా ఫార్మర్స్ రిజిస్ట్రీ పోర్టల్‌లో రైతు నమోదును ఈ నెల 28వ తేదీ లోపు నమోదు చేసుకోవాలని పలమనేరు మండల వ్యవసాయ అధికారి సంధ్య సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ఉచిత కంటి వైద్య పరీక్షలు చేస్తున్న శంకర్ నేత్రాలయ సిబ్బంది

కంటి ఆపరేషన్‌కు 40 మంది ఎంపిక

ప్రజాశక్తి -బంగారుపాళ్యం:

కంటి ఆపరేషన్‌కు 40 మంది ఎంపికయ్యారని శంకర్ నేత్రాలయం సిబ్బంది మురళీకృష్ణ తెలిపారు. సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో కంటి వైద్య పరీక్షలు చేసుకున్న 65 మందిలో 40 మందికి కంటి సమస్యలు గుర్తించామని వీరికి చెన్నై శంకర్ నేత్రాలయంలో ఉచితంగా చికిత్సలు చేపట్టామని చెన్నైకి రానుపోను ఉచిత బస్సు సౌకర్యం ఏర్పాటు చేశామని తెలిపారు.

రేషన్ షాపులు తనిఖీ చేస్తున్న సివిల్ సప్లై అధికారులు

రేషన్ షాపుల తనిఖీ

ప్రజాశక్తి - ఎస్ఆర్ పురం :

మండలంలోని కొత్తపల్లి గ్రామ పంచాయతీ కొత్తపల్లి మిట్టలో షాప్ నంబర్ 13, 14 డీలర్ షాపులను చిత్తూరు జిల్లా సివిల్ సప్లై అధికారి శంకర్ సోమవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రేషన్ షాపులలో స్టాక్ రిజిస్టర్ పరిశీలించారు. షాపులో మాన్యువల్‌గా ఉన్న స్టాక్ కు మిషన్ లోని స్టాక్ గమనించి సంతృప్తి వ్యక్తం చేశారు. స్టాక్‌లో, తూనికలలో ఏదైనా తేడాలు వస్తే కఠిన చర్యలు తప్పవు' అని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఆర్ఐ ప్రభాకర్ వీఆర్ఏ శేఖర్ పాల్గొన్నారు.

పాడి రైతులకు పశువైద్య మందులు పంపిణీ చేస్తున్న దృశ్యం

పశువైద్య మందులు పంపిణీ

ప్రజాశక్తి - ఎస్ఆర్ పురం :

పాడి రైతులకు పశువైద్య మందులు సోమవారం పంపిణీ చేశారు. మండలంలోని తయ్యూరు మండల పశు వైద్య కార్యాలయంలో జాతీయ డి వార్మింగ్ దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల పశు వైద్యాధికారి డాక్టర్ శ్రీవిద్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీవిద్య మాట్లాడుతూ విర్బక్ కంపెనీ వారి ఆధ్వర్యంలో పాడి ఆవులకు నులిపురుగుల నివారణ మందులను పంపిణీ చేశామని తెలిపారు. పాడి ఆవులు కలుషితమైన నీరు మేత ద్వారా కడుపులోకి పురుగులు చేరి పోషకాలను అందకుండా చేస్తున్నాయన్నారు. నులిపురుగుల నివారణ మందులు పాడి ఆవులకు వేయడంతో పాల ఉత్పత్తి బాగా పెరిగి ఆవు ఆరోగ్యవంతంగా ఉంటుందన్నారు. విర్బక్ కంపెనీ ఆధ్వర్యంలో పాడి రైతులకు డి వార్మింగ్ మందును అందించామన్నారు. అనంతరం పాడి రైతులకు నులిపురుగుల నివారణ పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో విర్బక్ కంపెనీ నరసింహ, పాడి రైతులు పాల్గొన్నారు.

వైభవంగా వేణుగోపాల స్వామి కళ్యాణోత్సవం

ప్రజాశక్తి -వికోట :

మండల కేంద్రమైన వి కోటలో వెలసిన రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాలస్వామి వారి కళ్యాణోత్సవం సోమవారం రాత్రి వైభవంగా నిర్వహించారు. స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా 5వ రోజు ఉదయాన్నే స్వామివారికి విశ్వబ్రాహ్మణ సంఘం వారిచే కాశి యాత్ర నిర్వహించారు. సాయంత్రం ఆలయ మండపంలో సర్పంచ్ పిఎస్ లక్ష్మి కుటుంబ సభ్యులు స్వామి కళ్యాణోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకకు పెద్ద ఎత్తున మహిళలు తరలి రావడంతో ఆలయం భక్తులతో సందడిగా మారింది. రాత్రి గరుడ వాహనంపై పట్టణ పురవీధుల్లో స్వామి విహరించారు.

నోటీసులు దారుణం

చిత్తూరు పాత బస్టాండ్ షాపుల యజమానుల ధర్నా

ప్రజాశక్తి -చిత్తూరు అర్బన్ : యాభై సంవత్సరాలు క్రితం పట్టాలు పొంది చిన్నా చితక వ్యాపారాలు చేసుకుంటున్న తమను చిత్తూరు నగరపాలక అధికారులు వెంటనే ఖాళీ చేయాలని నోటీసులు జారీ చేయడం అన్యాయమని చిత్తూరు పాత బస్టాండ్ షాపుల యజమానుల అసోసియేషన్ నాయకులు వాపోయారు. ఈ మేరకు సోమవారం ఉదయం చిత్తూరు కలెక్టర్ కార్యాలయం ఎదుట సంబంధిత షాపుల యజమానులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షులు జాఫర్ అలీ, కార్యదర్శి దయాలన్ మీడియాతో మాట్లాడుతూ.. 1996లో మొత్తం 54 మంది 8 లక్షల రూపాయలు ప్రభుత్వానికి చెల్లించి పట్టాలు పొందామని అప్పటి నుండి దుకాణాలను ఏర్పాటు చేసుకుని జీవనం సాగిస్తున్నామన్నారు. తమ స్థలాల్లో మల్టీప్లెక్స్ షాపింగ్ కాంప్లెక్స్ లను నిర్మిస్తామంటూ హఠాత్తుగా చిత్తూరు నగరపాలక సంస్థ అధికారులు నోటీసులు ఇవ్వడం అన్యాయమన్నారు. అధికారుల అనాలోచిత నిర్ణయాల కారణంగా తాము ఉపాధి కోల్పోతామని, జిల్లా అధికారులు తమను ఆదుకోవాలని కోరారు. లేనిపక్షంలో తాము ఉపాధి కోల్పోయి ఆత్మహత్యలు చేసుకోవాల్సి వస్తుందని అసోసియేషన్ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. తమ సమస్యను పరిష్కరించేంత వరకు రోజుకో రీతిలో స్థానిక గాంధీ విగ్రహం ఎదుట ఆందోళనలు నిర్వహిస్తామని స్పష్టం చేశారు. అనంతరం కలెక్టర్ సుమిత్ కుమార్ కు వినతిపత్రం అందించారు.

న్యాయం చేయాలి

50 సంవత్సరాలు క్రితం పట్టాల పొంది చిన్నా చితక వ్యాపారాలు చేసుకుంటున్న వారిని చిత్తూరు నగరపాలక అధికారులు వెంటనే ఖాళీ చేయాలని నోటీసులు జారీ చేయడం అన్యాయం. చిత్తూరు పాత బస్టాండ్ షాపుల యజమానులకు తగిన న్యాయం చేయకుండా ఖాళీ చేయించడం సకాదు. వారికి న్యాయం చేయాలి. చిత్తూరు పాత బస్టాండ్‌లో 1996లో మొత్తం 54 మంది 8 లక్షల రూపాయలు ప్రభుత్వానికి చెల్లించి పట్టాలు పొందారు.. ఈ నేపథ్యంలో దుకాణాలను ఏర్పాటు చేసుకొని, నాటి నుంచి నేటి వరకు వ్యాపారాలు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు.. ఈ స్థలాల్లో మల్టీప్లెక్స్ షాపింగ్ కాంప్లెక్స్‌ల నిర్మాణం పేరిట నగరపాలక సంస్థ అధికారులు ఖాళీ చేయాలని వారికి నోటీసులు అందించడం అన్యాయం. వారు కొనుగోలు చేసి న పట్టా స్థలాలను మున్సిపల్ కార్పొరేషన్ కు ఎలా అప్పగిస్తారు? సంబంధిత దుకాణాలపై గతంలోనే కోర్టు వారికి అనుకూలంగా ఇచ్చిన తీర్పును చూపినా పట్టించుకోకుండా మున్సిపల్ అధికారులు వారిపై ఒత్తిడి చేయడం దారుణం అన్నారు. అధికారుల అనాలోచిత నిర్ణయాలు మానుకోవాలి. సమస్యను పరిష్కరించే వరకు రోజుకో రీతిలో స్థానిక గాంధీ విగ్రహం ఎదుట వారు చేసే ఆందోళనలకు సిపిఎం మద్దతు వుంటుంది..

- వాడ గంగరాజు, సిపిఎం చిత్తూరు జిల్లా కన్వీనర్

విశిష్ట గుర్తింపు కార్డుతోనే రైతులకు సంక్షేమ పథకాలు

ప్రజాశక్తి -యాదమరి: రైతులకు విశిష్ట గుర్తింపు సంఖ్య (రైతు విశిష్ట సంఖ్య కార్డు) ఉంటేనే ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయని యాదమరి వ్యవసాయ అధికారిణి చరిత పేర్కొన్నారు. వ్యవసాయ అధికారిణి సోమవారం 'ప్రజాశక్తి'తో మాట్లాడుతూ రైతులందరూ విశిష్ట గుర్తింపు కార్డుకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. విశిష్ట గుర్తింపు కార్డు ఇవ్వడానికి ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేస్తుందని తెలిపారు. రైతు భరోసా కేంద్రంలో వున్న గ్రామ వ్యవసాయ సహాయకులు రైతులకి రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య ఇస్తారని పేర్కొన్నారు. దీని కోసం రైతులు వారి ఆధార్ కార్డు , పట్టాదారు పాస్ బుక్, ఆధార్ కి లింకు అయిన ఫోన్ నెంబర్ తీసుకుని వారి (రైతు సేవా కేంద్రం)లో గ్రామ వ్యవసాయ సహాయకులను సంప్రదించాలని తెలిపారు. ఈ విశిష్ట గుర్తింపు కార్డులను ఈ నెల 28వ తేదీ లోపు పొందాలని సూచించారు.

విశిష్ట గుర్తింపు సంఖ్య ఎందుకు అవసరం?

(రైతు డిజిటల్ గుర్తింపు కార్డు) విశిష్ట గుర్తింపు సంఖ్య లేకపోతే ఈ పథకాలకు అర్హులు కాదు..

1) పంటల బీమా
2) పీఎం కిసాన్ యోజన
3) పంటనష్ట పరిహారం
4)అన్నదాత సుఖీభవ
5)వ్యవసాయ యంత్ర పరికరాలపై రాయితీలు

రైతులు ఏ విధంగా నమోదు చేసుకోవాలి ?

రైతులు వెంటనే ఈ విధంగా నమోదు చేసుకోవాలి

1. రైతు సేవా కేంద్రం (ఆర్ఎస్‌కె) వద్దకు వెళ్లాలి.
2. మీ పేరు, ఊరు, ఆధార్ నెంబర్, పట్టాదారు పాస్ బుక్ వివరాలను అందించాలి.
3. నమోదు ప్రక్రియ పూర్తయ్యాక మీరు విశిష్ట గుర్తింపు సంఖ్య పొందుతారు.

ప్రత్యామ్నాయ ఎంపిక:

ఆర్ఎస్‌కె, సంబంధిత అధికారులకు ఫోన్ చేసి వివరాలు చెప్పండి. ఓటీపీ ద్వారా మీ నమోదు పూర్తి చేసుకోవచ్చు.

వ్యవసాయ అధికారిణి చరిత

విశిష్ట గుర్తింపు సంఖ్య ఎలా భద్రంగా ఉంచాలి?

ఆ సంఖ్యను ఫోన్లో సురక్షితంగా భద్రపరచండి లేదా పేపరుపై రాసి ఉంచండి. గుర్తింపు సంఖ్యను మరిచిపోయినా, ఆర్ఎస్‌కె కేంద్రానికి వెళ్లి మీ వివరాలతో పొందవచ్చు.

ఈ సంఖ్య వుంటే ఏ ప్రయోజనాలు, ఏయే సేవలు అందుతాయి?

ప్రభుత్వం అందించే పథకాలు
పంటల బీమా, పంటనష్ట పరిహారం
వ్యవసాయ శాస్త్రవేత్తల సలహాలు
వ్యవసాయ పరికరాలపై రాయితీలు

వ్యవసాయ రైతులకు ఏయే సూచనలు ఇస్తున్నారు?

ప్రభుత్వ సంక్షేమ పథకాలు కావాలంటే రైతులందరూ వెంటనే ఫార్మర్ రిజిస్ట్రీలో పేరును నమోదు చేసుకోవాలి. లేని పక్షంలో ప్రభుత్వం అందించే పథకాల ప్రయోజనాలు పొందే అవకాశాలు కోల్పోతారు.

అంగన్‌వాడీ ఉద్యోగాలకు దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాశక్తి -కార్వేటినగరం: కార్వేటినగరం ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలో ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ ఉద్యోగాలకు అర్హులైన వారు దరఖాస్తులు చేసుకోవాలని సీడీపీవో పద్మసునందన పేర్కొన్నారు. సోమవారం సీడీపీవో మాట్లాడుతూ ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని శ్రీరంగరాజపురం మండలం సీకే పురం అంగన్‌వాడీ కేంద్రంలో హెల్పర్(బీసీ–బీ), కార్వేటినగరం పెద్దదళితవాడలో అంగన్‌వాడీ వర్కర్ (ఎస్‌సి), మండలంలోని ఆర్‌కెవిబిపేట అంగన్‌వాడీ కేంద్రంలో హెల్పర్(ఓసీ), వెదురుకుప్పం మండలంలోని చిన్నపోడుచేను అంగన్‌వాడీ వర్కర్(ఎస్‌సి) ఖాళీలను భర్తీ చేయడానికి నోటిఫికేషన్ విడుదల చేశారన్నారు. అర్హులైన వారు ఈ నెల 12వ తేదీ నుంచి 22వ తేదీ సాయంత్రం 5 గంటల లోపు దరఖాస్తులను సీడీపీవో కార్యాలయంలో సమర్పించాలని సూచించారు.

గర్భిణులకు వైద్య పరీక్షలు నిర్వహించి సలహాలు ఇస్తున్న వైద్యాధికారిణులు

గర్భిణులు వైద్యుల సలహాలు పాటించాలి

ప్రజాశక్తి - సోమల: గర్భవతులు వైద్యుల సలహాలు, సూచనలు పాటించి పౌష్టికాహారాన్ని స్వీకరించి ప్రభుత్వ వైద్యశాలలో సుఖప్రసవాలు అయ్యేలా సహకరించాలని కందూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు విజయలక్ష్మి, నీలిమ కోరారు. ఆరోగ్య కేంద్రంలో పీఎంఎస్ఎంఏ కార్యక్రమంలో భాగంగా 37 మంది గర్భిణులకు సోమవారం వైద్య పరీక్షలు నిర్వహించి సలహాలు, సూచనలు అందించి మందులు, మాత్రలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గర్భిణులు వైద్యుల సూచన మేరకు ప్రతినెలా తొమ్మిదవ తేదీ ఆస్పత్రికి వచ్చి వైద్య పరీక్షలు నిర్వహించుకోవాలని, రక్త పరీక్షలు చేయించుకుని రక్తం తక్కువగా ఉన్నవారు ఐరన్ మాత్రలు మింగాలని, పాలు, గుడ్లు, ఆకుకూరలు నిత్యం ఆహారం తీసుకుంటూ గర్భిణికి, గర్భంలోని శిశువుకి పౌష్టికాహారం అందేలా చూడాలని కోరారు. గర్భిణులు ఆరోగ్యం రీత్యా సమస్యలు వస్తే స్థానిక ఆశా కార్యకర్తలకు తెలిపి 108 ద్వారా వైద్యశాలకు వచ్చి వైద్యం పొందాలని సూచించారు. గ్రామంలోకి వచ్చే 104 వాహనం ద్వారా వైద్య సేవలు పొంది ఆరోగ్యంగా వుంటూ వైద్యులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

సెట్ కన్వీనర్‌గా నియామక పత్రాలు స్వీకరణ

ప్రజాశక్తి - క్యాంపస్: ఆంధ్రప్రదేశ్ హయ్యర్ ఎడ్యుకేషన్ కౌన్సిల్ రాష్ట్రంలో వివిధ విశ్వవిద్యాలయాల కు కేటాయించిన ప్రవేశ పరీక్షల నిర్వహణ బాధ్యతలను భాగంగా ఎస్వీ యూనివర్సిటీ కి కేటాయించిన ఏపీ పీజీ సెట్ 2025 , ఏపీ రీసెట్ 2025 ప్రవేశ పరీక్షల యొక్క కన్వీనర్ నియామక పత్రాన్ని వర్సిటీ ఉపకులపతి ఆచార్య అప్పారావు, రిజిస్ట్రార్ ఆచార్య భూపతి నాయుడు చేతుల మీదుగా సోమవారం ఆచార్య పిసి వెంకటేశ్వర్లు అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు పలువురు అభినందనలు తెలిపారు.

షాదిమహల్ అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి -తిరుపతి టౌన్ : ముస్లింల అభివృద్ధికి ఎన్డీఏ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎంఎల్ఎ ఆరణి శ్రీనివాసులు అన్నారు. సోమవారం ఆర్‌సి రోడ్డులోని షాదీమహల్‌లోని అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అసంపూర్తిగా ఉన్న ప్రహరీగోడ, డ్రైనేజీ కాల్వ పనులను మున్సిపల్ కార్పొరేషన్ నిధులతో పూర్తి చేస్తామన్నారు. ఈ రెండు పనులకు 8 లక్షల 30వేల రూపాయలు కేటాయించినట్లు చెప్పారు. టిడిపి పార్లమెంట్ అధ్యక్షులు నరసింహయాదవ్, మైనార్టీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి మహబూబ్‌బాషా పాల్గొన్నారు.

మరుగుదొడ్లు బాగు చేయండి

పిచ్చి మొక్కలకు నిలయంగా మారిన సామూహిక మరుగుదొడ్లు

ప్రజాశక్తి -శాంతిపురం : శాంతిపురం మండల కేంద్రంలోని పోలీస్ అవుట్ పోస్టు వద్ద సామూహిక మరుగుదొడ్ల సముదాయం నిర్లక్ష్యానికి గురవుతోంది. ఈ మరుగుదొడ్ల సముదాయ నిర్వహణను పంచాయతీ అధికారులు విస్మరించారు. శాంతిపురం మండల కేంద్రంలో బస్ స్టాప్ సమీపంలో ఉన్న మరుగుదొడ్లను వినియోగంలోకి తీసుకురావాలని పలువురు కోరుతున్నారు. బయటి ప్రాంతాల నుంచి ఎందరో శాంతిపురం మండల కేంద్రానికి వచ్చి వెళుతుంటారు. వారి ప్రత్యేక అవసరాలు తీర్చుకోవడానికి కనీసం మరుగుదొడ్లు కూడా లేక పోవడంతో ఇబ్బందులు పడుతున్నారని స్థానికుల పేర్కొంటున్నారు. 2018 సంవత్సరంలో ప్రారంభించిన ఈ మరుగుదొడ్ల సముదాయాన్ని కొద్ది కాలం పాటు సవ్యంగానే కొనసాగింది. ఆపై ప్రభుత్వం మారడంతో ఇది దుస్థితికి చేరుకుంది. మరుగుదొడ్ల చుట్టూ పిచ్చి మొక్కలు ఏపుగా పెరిగి అడవిలా తయారైంది. దీంతో అక్కడ పగటి పూటే పాములు యథేచ్ఛగా తిరుగుతున్నాయని స్థానికులు తెలిపారు. పంచాయతీ అధికారులు దీనిపై దృష్టి సారించి స్థానిక పోలీస్ అవుట్ పోస్టు వద్ద ఉన్న మరుగుదొడ్లను వినియోగంలోకి తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు.

సెల్ ఫోన్ వాడకం తగ్గించాలి

విద్యార్థులకు ఎమ్మెల్యే హితవు

కంటి అద్దాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యేతో విద్యార్థినులు

ప్రజాశక్తి -పలమనేరు: విద్యార్థులు సెల్ ఫోన్ల వాడకాన్ని తగ్గించాలని పలమనేరు ఎమ్మెల్యే అమరనాథరెడ్డి పేర్కొన్నారు. జాతీయ అంధత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో పట్టణంలోని బాలిక ఉన్నత పాఠశాల, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల లో పలువురు విద్యార్థులకు ఉచిత కంటి అద్దాలను ఎమ్మెల్యే చేతుల మీదుగా సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటేనే చదువుపై శ్రద్ధ పెట్టవచ్చని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పలు కార్యక్రమాలు చేపడుతు న్నాయన్నారు. అందులో భాగంగా కంటిచూపు సమస్యలను పరిష్కరిం చేందుకు ఈ కార్యక్ర మం నిర్వహించారన్నారు. విద్యార్థులు సెల్‌ఫోను వాడకం తో కంటి చూపును త్వరగా కోల్పోయే అవకాశాలు ఎక్కువగా ఉన్న కారణంగా సెల్ ఫోన్ వాడకం తగ్గించుకోవాలని సూచించారు. అనంతరం కంటి చూపు సమస్యలతో బాధ పడుతున్న పలువురు విద్యార్థినులకు ఆయన కంటి అద్దా లు పంపిణీ చేశారు. ఈ కార్యక్ర మా లలో పలమనేరు కో ఆపరేటివ్ సూపర్ బజార్ అధ్యక్షులు ఆర్‌వి బాలాజీ, జిల్లా అంధత్వ నివారణ సంస్థ ప్రోగ్రాం మేనేజర్ డాక్టర్ అర్పిత, ఎంఈఓ బాలసుబ్రహ్మణ్యం, బాలికోన్నత పాఠశాల హెచ్ఎం లత, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ప్రశాంతి, పీఎం ఓఓ మధు, ఎంపిహెచ్ఈఓ జయశంకర్, టీడీపీ నాయ కులు ఆర్‌బిసి కుట్టి, గిరిబాబు, సుబ్రహ్మణ్యం గౌడ్, నాగరాజు, ఖాజా, చాంద్ బాషా, శ్రీధర్, కిరణ్, బీఆర్‌సీ కుమార్, సుధాకర్, శంకరప్ప పాల్గొన్నారు.

భద్రతా నియమాలు పాటించాలి: డిఎస్‌పి

రోడ్డు భద్రతా నియమాలు, జాగ్రత్తలు వివరిస్తున్న డిఎస్‌పి సయ్యద్ మహ్మద్ అజీజ్

ప్రజాశక్తి -విజయపురం: రోడ్డు భద్రతా నియమాలు ప్రతి ఒక్కరూ కచ్చితంగా పాటించాలని నగరి డిఎస్‌పి సయ్యద్ మహ్మద్ అజీజ్ సూచించారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వివిధ పనుల అవసరాల కోసం బయటికి వెళ్లిన ప్రజలు సురక్షిత ప్రయాణం చేయాలన్నారు. రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు హెల్మెట్ లేకపోవడం వల్ల విలువైన ప్రాణాలు కోల్పోయి వారి కుటుంబాలు అనాథలుగా మిగులుతున్నారని, ద్విచక్ర వాహన దారులు కచ్చితంగా హెల్మెట్ వినియోగించాలని సూచించారు. బాలురు వాహనాలు నడుపుతూ పట్టుబడితే సంబంధిత తల్లిదండ్రులపై కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. ముఖ్యంగా నెంబర్ ప్లేట్ లేకుండా కనిపించే వాహనాలను, ప్రధానంగా ట్రాక్టర్లు అధికంగా కనిపిస్తున్నాయని, అవి పట్టుబడినప్పుడు సీజ్ చేస్తామని హెచ్చరించారు. మద్యం మత్తులో డ్రైవింగ్, రాంగ్ రూట్‌లో డ్రైవింగ్, ట్రిపుల్ రైడింగ్, హెల్మెట్ లేకుండా నిర్లక్ష్యపు డ్రైవింగ్ చేయొద్దని జాగ్రత్తగా డ్రైవ్ చేయాలని, మీ కుటుంబాన్ని సురక్షితంగా ఉంచుకోవాలని సూచించారు. ముఖ్యంగా గంజాయి, డ్రగ్స్‌పై ప్రత్యేక నిఘా పెట్టామని తెలిపారు. నగరి, విజయపురం, నిండ్ర మండలంలో తనిఖీలు ముమ్మరంగా జరుగుతున్నాయన్నారు. మండలాలలో గంజాయి రవాణా, తాగే వారు పేరు తమ దృష్టికి తేవాలని, మత్తు పదార్థాలపై సమాచారం అందిస్తే వారి పేరు గోప్యంగా ఉంచుతామని, 91 83339 92296, 91 94407 96723 ఫోను నెంబర్లకు సమా చారం అందించాలన్నారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి, భవిష్యత్తు మార్గాన్ని ఎంచుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో సిఐ మహేశ్వర్ వారి సిబ్బంది పాల్గొన్నారు.

కల్తీ నెయ్యి వాడిన వారికి ఇక అధోగతే: మాజీ ఎమ్మెల్సీ



ప్రజాశక్తి -శాంతిపురం: తిరుమల లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యి వాడిన వారికి ఇక అధోగతేనని మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు అభిప్రాయపడ్డారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ గత జగన్ ప్రభుత్వంలో తిరుమల లడ్డూ తయారీలో కల్తీ నెయ్యి వినియోగించడంపై దాఖలైన కేసులో సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు సిబిఐ డైరెక్టర్ ఐదుగురు సభ్యులతో కూడిన సిట్ కమిటీ ఏర్పాటు చేసిందన్నారు. సిబిఐ పర్యవేక్షణలో కమిటీ ఏర్పాటు అయ్యిందన్నారు. ఈ మేరకు కమిటీ తిరుమలలో కల్తీ నెయ్యి వ్యవహారం పై దర్యాప్తు చేపట్టిందన్నారు. కల్తీ నెయ్యిని సరఫరా చేసినట్టు అభియోగాలు ఎదుర్కొంటున్న ఏఆర్, బోలే బాబా, వైష్ణవి డెయిరీ, కార్యాలయాలతో పాటు సదర సంస్థకు చెందిన వ్యక్తుల ఇళ్లలో తనిఖీలను చేపట్టిందన్నారు. ఈ తనిఖీలలో తిరుమలలో లడ్డూ తయారీలో కల్తీ నెయ్యితో ప్రసాదం తయారు చేస్తున్నట్లు ఆధారాలు లభించాయని తెలిపారు. ఈ మేరకు ముగ్గురు నిందితులను అరెస్టు చేశారని వారికి కోర్టు పది రోజుల రిమాండ్ కూడా విధించిందన్నారు. సిట్ కమిటీ క్షుణ్ణంగా దర్యాప్తు చేసి కల్తీ నెయ్యికి బాధ్యులైన వారిపై చర్యలకు ఉపక్రమించిందన్నారు. గత జగన్ ప్రభుత్వం భక్తుల మనోభావాలు దెబ్బతీసేలా వ్యవహరించిన తీరు దీని ద్వారా స్పష్టమవుతోందన్నారు. గత ఐదేళ్లలో 300కు పైగా దేవాలయాలపై దాడులు విగ్రహాల ధ్వంసం పట్టణంలో జరిగాయన్నారు.టిటిడిలో అన్యమతస్తుల నియామకం, బస్సు టికెట్లపై అన్యమత ప్రచారం, తిరుమల కొండపై అన్యమత గుర్తులు, టీటీడీ వెబ్ సైట్ లో అన్యమత బోధనలు చేసి భక్తుల మనోభావాలను గత జగన్ ప్రభుత్వం దెబ్బతీసిందని ఆయన పేర్కొన్నారు. అశ్లీల వెబ్ సైట్ ను భక్తులకు లింకులు పంపడం దర్శనం, వసతి, అద్దె, టోల్, ప్రసాదాల ధరలను పెంచడం వంటి అనేక ఘటనలతో తిరుమల పవిత్రతను దెబ్బతీసిందన్నారు. నిందితులపై కఠిన చర్యలు తప్పవన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం తిరుమల భక్తులకు మెరుగైన సేవలు అందించేలా చర్యలు తీసుకుంటోందని కొనియాడారు.

క్రైం న్యూస్

అర్ధరాత్రి దొంగలు హల్‌చల్

ప్రజాశక్తి- గంగాధర నెల్లూరు: అర్ధరాత్రి దొంగలు ఆదివారం అర్ధరాత్రి హల్‌చల్ చేశారు. ఈ సంఘటన గంగాధర నెల్లూరు మండలం మోతరంగనపల్లిలో ఆదివారం రాత్రి చోటుచేసుకుంది. బీఎస్ఎఫ్ అధికారి గోపిరెడ్డి ఇంట్లో దొంగతనం జరిగిందని స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. వెంటనే స్పందించిన సీఐ శ్రీనివాసంతి ఘటనా స్థలానికి చేరుకొని ఆరా తీశారు. కారును స్థానికులపై దూసుకెళ్లేలా భయభ్రాంతులకు గురిచేసి పరారయ్యారు. బీఎస్ఎఫ్ అధికారి గోపిరెడ్డి ఇంట్లో తల్లి సావిత్రమ్మ మాత్రమే ఉంటోంది.

కృత్రిమ అవయవాలకు పేర్లు రిజిస్ట్రేషన్ చేయించుకుంటున్న దృశ్యం

ఉచిత కృత్రిమ అవయవాల రిజిస్ట్రేషన్‌కు విశేష స్పందన

ప్రజాశక్తి -పలమనేరు: పలమనేరులో లయన్స్ సేవా కేంద్రంలో సోమవారం ప్రారంభమైన వికలాంగుల కృత్రిమ అవయవాల రిజిస్ట్రేషన్ కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. శ్రీపురం సీతారామయ్య, నాగమణి చారిటబుల్ ట్రస్ట్, పలమనేరు హెల్పింగ్ హ్యాండ్స్, నైస్, జాయినింగ్ ద డాట్స్ (జె టి డి)సేవా సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో దాదాపు 50 మంది వికలాంగులు తమ కృత్రిమ అవయవాల కోసం హాజరు కాగా అందులో 25 మంది కృత్రిమ అవయవాల కోసం అర్హత పొందారు. వారి అవయవ నమూనాకు సంబంధించి, అవయవ అమరికకు సంబంధించి కొలతలు తీసుకున్నారు. ఈ సందర్భంగా శ్రీపురం సీతారామయ్య, జెటిడి ఫౌండర్ ధనంజయ, మాట్లాడుతూ తమ సంస్థల ఆధ్వర్యంలో అర్హత పొందిన వికలాంగులకు కృత్రిమ అవయవాలను పూర్తి ఉచితంగా మార్చి 31వ తేదీ లోపల అందజేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీపురం సీతారామయ్య, ధనంజయతో పాటు పలమనేరు హెల్పింగ్ హ్యాండ్స్ బృందం శివ పాల్గొన్నారు.

గ్రాడ్యుయేషన్ డేలో పాల్గొన్న మదర్ థెరిసా విద్యార్థులు

ఘనంగా గ్రాడ్యుయేషన్ డే

ప్రజాశక్తి-పెద్దపంజాణి: మదర్ థెరిసా పాఠశాలలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డేను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పలమనేరు వి కేర్ హాస్పిటల్ డాక్టర్ ఖలీల్ ఉల్లా ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డేవిడ్ బెర్కిమాన్ అతిథులకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా డాక్టర్ ఖలీల్ ఉల్లా మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు కోసం శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులు తమ జీవితంలో ఎల్లప్పుడూ విజయం సాధించాలని కోరారు. మదర్ థెరిసా పాఠశాల విద్య, సాంస్కృతిక, క్రీడా రంగాలలో అత్యుత్తమ ప్రదర్శనను అందించడానికి ప్రసిద్ధి చెందిందని తెలిపారు. పాఠశాల విద్యార్థుల సర్వాంగ వికాసానికి ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందన్నారు. పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ రవీంద్ర బాబు విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం విద్యార్థుల జీవితంలో ఒక మైలురాయిగా నిలిచింది,విద్యార్థుల శ్రద్ధ,కృషి, విజయాలను ప్రశంసించారు.విద్యార్థులు అద్భుతమైన సాంస్కృతిక ప్రదర్శనలు ప్రదర్శించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చెత్త నుండి సంపద కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎంపిడివో నారాయణ

చెత్త నుండి సంపద కేంద్రం పరిశీలన

ప్రజాశక్తి -సోమల: సోమల మండలం ఇరికిపెంట గ్రామ సమీపంలోని చెత్త నుండి సంపద కేంద్రాన్ని ఎంపీడీవో నారాయణ సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన సచివాలయ సిబ్బందికి పలు సూచనలను అందించారు. ఎస్ డబ్ల్యూ పిసి(చెత్త నుండి సంపద కేంద్రం) షెడ్డులోని తొట్టెలలో వానపాములను వదిలి తద్వారా తయారయ్యే ఎరువులను రైతులకు సరసమైన ధరకు అమ్మి పంచాయతీకి ఆదాయం సమకూర్చుకోవాలని ఇందుకోసం పంచాయతీ పరిధిలోని అన్ని గ్రామాలలో చెత్త సేకరణ చేసి తడి పొడి చెత్తను వేరు చేసి షెడ్డులోని తొట్టెలలో నింపాలని ఆదేశించారు. ముఖ్యంగా పారిశుధ్యం పై దృష్టి సారించి మురుగునీటి కాలువలలో చెత్తాచెదారాన్ని తొలగించడం, పిచ్చి మొక్కలు తొలగించాలని, ఓవర్ హెడ్ ట్యాంకుల వద్ద పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని కోరారు. అనంతరం గ్రామ సమీపంలోని కాలనీలో లబ్ధిదారులు నిర్మించుకుంటున్న గృహాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రెడ్డప్ప, ఈవో ఆర్ డి లక్ష్మీదేవి, ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ అనూష, పంచాయతీ కార్యదర్శి మేనక పాల్గొన్నారు.



విద్యుత్ షార్ట్ సర్క్యూట్

మండల కార్యాలయంలో రూ.20 లక్షల ఆస్తి నష్టం

ప్రజాశక్తి-ఐరాల: ఐరాల మండల కార్యాలయంలో సోమవారం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా 20 వేల రూపాయల ఆస్తి నష్టం సంభవించింది. ఐరాల మండల తహశీల్దారు, ఎంపీడీవో, ఏపీవో, ఏవో, హౌసింగ్ కార్యాలయాల్లో సోమవారం సాయంత్రం 4.30 గంటల ప్రాంతంలో వీఆర్‌ఏ, వీఆర్వోల మీటింగ్, వ్యవసాయ శాఖపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిస్తున్నారు. అదే సమయంలో బయట నుండి ఓ శబ్దం రావడంతో వెళ్లి చూడగా ఓ విద్యుత్ స్తంభంలో షార్ట్ సర్క్యూట్ సంభవించింది. దీనివల్ల 10 కంప్యూటర్లు, ఫ్యాన్లు, మీటర్ బోర్డులు, ఇతరత్రా ఎలక్ట్రానిక్ వస్తువులు సుమారు 20 లక్షల వరకు ఆస్తి నష్టం వాటిల్లినట్లు ఐరాల మండల తహశీల్దార్ మహేష్ తెలిపారు.